
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
గురువారం
24 ఏప్రిల్ 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



2లో

దాయాది పాక్ పై భారత్ పంచతంత్ర వ్యూహం ప్రయోగించింది. శత్రు దేశానికి ఆయువు పట్టు లాంటి ఐదు ఒప్పందాలపై ఉక్కు పాదం మోపింది. సరిహద్దు దేశానికి సింధు జలాలను నిలిపివేసి ఎడారిగా చేసే ప్రయత్నానికి ఊపిరి పోసింది. పాక్ ఆనవాళ్లు మన దేశంలో కనిపించకుండా చేసేందుకు నడుం బిగించింది. పాక్ జాతీయులు సార్క్ వీసాదారులు, పీపుల్ టూ పీపుల్ టాక్, ఎంబసీ అధికారులు తక్షణమే భారత్ ను వీడాలని హుకుం జారీ చేశారు. 48 గంటల్లో వెళ్లకపోతే జైలు ఊచలు లెక్కించాల్సి ఉంటుందని హెచ్చరించింది. అట్టారి బోర్డర్ సరిహద్దు మూసివేతకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.! డిఫెన్స్ ఒప్పందాలు పూర్తిగా రద్దు చేస్తున్నట్లు, ఇరు దేశాల విదేశాంగ శాఖలు మూసివేయాలని నిర్ణయించారు.

- కలంజ్యోతి ప్రతినిధి



# పాక్‌పై పాంచ్ పటాకా!



- 3 వేల మంది మావోయిస్టులు?
- బంకర్ లో తలదాచుకున్న హిడ్మా
- గుట్ట చుట్టూ 8 వేల బలగాలు
- దేశంలోనే అతిపెద్ద సైనిక చర్య
- 72 గంటలుగా కొనసాగుతున్న కూంబింగ్
- వారం రోజుల పాటు కొనసాగనున్నట్టు సమాచారం
- నక్సలైట్లకు నిత్యావసర సరుకుల నిలిపివేత

5లో

# కర్రెగుట్టలో హైటెన్షన్!



# బారాముల్లాలో ఇద్దరు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్ బారాముల్లాలోని ఓపీ టిక్కా వద్ద చొరబాటుకు యత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. బుధవారం వేకువజామున ఉరి నాలా సరిహద్దు వద్ద భద్రతా దళాలకు ఉగ్రవాదులు తారసపడ్డారు. వెంటనే యాక్షన్ మోడ్ లోకి దిగిన చినార్ కార్ప్స్ దళం ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదులకు సంబంధించిన వివరాలను వెల్లడించలేదు. కాగా మంగళవారం పహల్గామ్ దాడిలో పాల్గొన్న ఆరుగురిలో నలుగురు పాక్, ఇద్దరు స్థానిక ఉగ్రవాదులున్నట్లు ఐబీ గుర్తించింది. ఈ ఉగ్రవాదుల్లోనే ఇద్దరు సరిహద్దు దాటేందుకు ప్రయత్నించరా అనేదానిపై ఆరా తీస్తున్నారు. కాగా పహల్గామ్ దాడిపై ఎన్ఐఏ దర్యాప్తు ప్రారంభించింది. శ్రీనగర్ కు చేరుకున్న ఎన్ఐఏ బృందం ఇంటలిజెన్స్ ద్వారా సేకరించిన సమాచారాన్ని డీ కోడ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నది. దాడి జరిగిన ప్రాంతంలో ఓ అనుమానాస్పద నంబర్ లేని బైక్ ను గుర్తించారు. పహల్గామ్ దాడికి సరిగ్గా మూడు వారాల కిందటే పాక్ ఉగ్రవాదులతో కలిసి స్థానిక ఇద్దరు ఉగ్రవాదులు రెక్కీ నిర్వహించారని గుర్తించారు. స్థానిక హోటల్లో రెక్కీ నిర్వహించినట్లు తేలింది.

# ఇస్లాం ఉన్నంతకాలం ఉగ్రవాదం

## ప్రముఖ రచయిత్రి తస్లీమా నస్రీన్



**కలంజ్యోతి, న్యూ ఢిల్లీ:** ఇస్లాం ఉన్నంత కాలం ఉగ్రవాదం మనుగడ సాగిస్తూనే ఉంటుంది, ఆలోచనాపరులు, హేతువాదులు, మహిళలకు భద్రత ఉండదని ప్రముఖ రచయిత్రి తస్లీమా నస్రీన్ అన్నారు. పహల్గామ్ దాడిపై బుధవారం ఆవేదన వ్యక్తం చేస్తూ తన సామాజిక మాధ్యమం వేదికగా పోస్టు పెట్టారు. పువ్వులు వాడిపోతూనే ఉంటాయని, పిల్లలు చనిపోతూనే ఉంటారని అన్నారు. ఇస్లాం గర్భం నుంచి ద్వేషం పుడుతూనే ఉంటుందన్నారు. రాక్షసులు జన్మిస్తూనే ఉంటారన్నారు. ఇస్లాం ఉన్నంత వరకు ఏ రాజ్యం, ఏ రాష్ట్రం, ప్రపంచ నాగరికంగా మారదన్నారు. ఒక మతానికి మానవీయత లేకపోతే దానిని మానవీయత దారిలో పెట్టేందుకు చూడాలని, అయినా మారకపోతే దాన్ని వదిలేయాలని అన్నారు. మతాలనేవి అబద్ధాల పునాదులే అన్నారు. కానీ, ఒక్క శ్వాసతో అవన్నీ అదృశ్యమవుతాయని చెప్పారు. అజ్ఞానం, విద్య లేకపోవడం వల్ల మతం మూలాలను పెకిలించడం అంత సులభం కాదన్నారు. కాలక్రమంలో మానవులు మరింత అమానవీయంగా మారతారని అన్నారు. అనాగరికత నుంచి తమను తాము వదిలించుకున్నప్పుడే నిర్దిష్ట మతం పరిణామం ఆగిపోతుందని తస్లీమా నస్రీన్ తన అభిప్రాయాలను సామాజిక మాధ్యమం వేదికగా పంచుకున్నారు.



# పాక్‌పై పాంచ్ పటాకా!


- ఐదు కీలక ఒప్పందాలు రద్దు
- సీసీఎస్ సమావేశంలో నిర్ణయం
- సింధు జలాల నిలిపివేత
- పాకిస్థానీల వీసా రద్దు, అట్టారి బొర్డర్ మూసివేత
- 48 గంటల్లో పాక్ జాతీయులు, ఎంబసీ అధికారులు దేశం వీడాలి
- డిఫెన్స్ ఒప్పందాలు పూర్తిగా రద్దు
- దాడి వెనుక పాక్ హస్తం ఉందని స్పష్టీకరణ
- పీవోకే స్వాధీనం?
- స్లీపర్ సెల్స్ పని పడదాం
- ఆహార సరఫరా నిలిపేద్దాం

**కలంజ్యోతి ప్రతినిధి :**

పహల్గామ్ దాడిపై ప్రతీకార చర్యలకు దిగింది భారత్ సర్కార్. సీసీఎస్ సమావేశంలో పాక్ ను ఇరుకున పెట్టే ఐదు నిర్ణయాలను తీసుకున్నది. బుధవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రా చీఫ్ అజిత్ ధోవల్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్ .జై శంకర్ , విదేశాంగ కార్యదర్శి అధ్యక్షతన బుధవారం రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం లోక్ కళ్యాణ్ మార్గ్ లో జరిగిన ఉన్నత స్థాయి భద్రతా సమావేశం 2.30. గంటల పాటు కొనసాగింది. దౌత్యపరంగా కఠిన చర్యలకు దిగింది. ఐదు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. మొదటిది సింధు జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేసింది.

**సింధూ నదీ జలాల ఒప్పందు రద్దు**

పాకిస్థాన్‌తో కుదుర్చుకున్న సింధూ నదీ జలాల ఒప్పందం1960 వెంటనే నిలిపివేత అమల్లోకి వస్తున్నది. అటారీలోని ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు తక్షణమే మూసివేత. సరైన ధ్రువపత్రాలతో భారత్‌కు వచ్చినవాళ్లు మే 1లోపు తిరిగి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశం నిషేధం. దాని కింద గతంలో ఇచ్చిన వీసాలూ రద్దు. ఈ వీసా కింద ఇప్పటికే భారత్‌లో ఉన్న పాక్ పౌరులు 48 గంటల్లో స్వదేశానికి వెళ్లిపోవాలని అల్టిమేటం జారీ చేసింది. భారత్‌లోని పాక్ హైకమిషన్‌లో ఉన్న సైనిక, వాయు, నౌకాదళ సలహాదారులు వారం రోజుల్లో దేశం వీడాలని హుకుం జారీ చేసింది. ఇదే సమయంలో భారత్ సైతం ఇస్లామాబాద్‌లో ఉన్న త్రివిధ దళాల సలహాదారుల్ని ఉపసంహరించుకుంటుందని వెల్లడించారు. ఇరు వైపులా దౌత్య కార్యాలయాల్లో సిబ్బందిని 55 నుంచి 30కి కుదించాలని నిర్ణయించారు. మే 1వ తేదీ నుంచి ఇది అమల్లోకి వస్తుందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సింధూ జలాల నిలుపుదలతో పాకిస్థాన్ ఎడారిగా మారే ప్రమాదం పొంచి ఉన్నది.



**ఉగ్రదాడిలో 26మంది మృతి : కేంద్రం ప్రకటన**

జమ్మూకశ్మీర్‌లో విజయవంతంగా ఎన్నికల నిర్వహణ, ఆర్థికాభివృద్ధి వైపు దూసుకెళ్తున్న వేళ పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత్ ఆరోపించింది. పహల్గాం దాడిలో 25 మంది భారతీయులు, ఓ నేపాల్ జాతీయుడు మృతి చెందినట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసిన ఆయన.. ఇటీవల తహవూర్ రాణాను భారత్‌కు రప్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మరో వైపు, కేంద్ర ప్రభుత్వం గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ భేటీ జరగనున్నట్లు తెలుస్తోంది.

**పీవోకే స్వాధీనం?**

సీసీఎస్ సమావేశంలో పలు రహస్య నిర్ణయాలు కూడా తీసుకున్నట్టు తెలుస్తున్నది. విదేశాంగ కార్యదర్శి మిస్రీ కేవలం దౌత్య పరమైన నిర్ణయాలను మాత్రమే వెలువరించారని, ఇంకా కఠినమైన కొన్ని నిర్ణయాలను కేంద్రం గోప్యంగా ఉంచినట్టు తెలుస్తున్నది. ఉగ్రవాదులకు సహాయం చేసే దేశంలోని స్లీపర్ సెల్స్ పని పట్టాలని సీసీఎస్ సమావేశంలో నిర్ణయించారు. పాక్ తో ఉన్న కొద్ది సత్సంబంధాలను కూడా పూర్తి తెంచుకోవాలని నిర్ణయించారు. అంటే పాక్ కు సరఫరా చేస్తున్న గోధుమలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాల సరఫరా పూర్తిగా నిలిపివేయాలని, అదే సమయంలో పీవోకే ను స్వాధీనం చేసుకోవాలని, సరిహద్దు వద్ద భారత సైన్యం మోహరించాలని నిర్ణయించారు. కహుటాలో ఉన్న15 నుంచి 20 మంది ఉగ్రవాదులను పూర్తిగా సైన్యం చుట్టుముట్టిందని తెలుస్తున్నది. మూడు (జల, వాయు, భూతల సైనికులు) సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే మూడు సైన్యాలు ఆయా ఆర్మీ చీఫ్ ల ఆదేశాల మేరకు సిద్ధంగా ఉన్నాయి. అదే సమయంలో చివరి హెచ్చరికగా పాక్ లో భారత్ వ్యతిరేక శక్తులను అప్పగిస్తారా? చస్తారా? అనే హెచ్చరికను పాక్ కు అవకాశంగా ఇవ్వాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తం అయింది.










## భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాల

# విద్యార్థుల ప్రభంజనం

**కలంజ్యోతి, నర్సంపేట :** ఇంటర్మీడియట్ ఫలితాలలో నర్సంపేట పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల నర్సంపేట సీఐ రమణమూర్తి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఇలాగే అత్యధిక మార్కులు సాధించి తమ జీవిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులకు సమాజంలో మంచిపేరు ప్రఖ్యాతులు సంపా దించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్ డబ్లూ (ఎఫ్)లో వట్టం నవ్య 977/1000, జి ప్రసన్న 959/1000, బోడ అశ్విని 939/1000, ఎంఎల్టీ గ్రూపులో ఎం.అం కిత 901/1000, ఈటీ గ్రూపులో 844/1000 అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంఎల్టీ గ్రూపులో లూనావత్ మంజుల 470/500, బానోత్ ప్రవీణ్ 456/500, ఎంపీ హెచ్ డబ్ల్యూ (ఎఫ్) గ్రూపులో గొర్రె అఖిల 463/500, మంద పూజ 457/500, పొనక మయూరి 452/500 మార్కులను సాధించారు. ఈ సందర్భంగా కరుణశ్రీ హాస్పిటల్, భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాల డైరెక్టర్స్ గాదె రమేష్, డాక్టర్ విక్రమ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ దూపటి మనోహర్, సీనియర్ జర్నలిస్ట్ జినుకల రజని కుమార్, సీఐ రమణమూర్తిని సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## జగ్గారెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్‌కు సీఎం

**కలంజ్యోతి, ఆందోల్ :** సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి కుమార్తె జయరెడ్డి ఇంగేజ్ మెంట్ వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై ఆమెను దీవించారు. సీఎం వెంట ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రులు ఉత్తమ్ కుమార్, ప్రముఖులు పాల్గొన్నారు.

## పహల్గావ్ ఘటనపై కొవ్వొత్తుల ప్రదర్శన

**కలంజ్యోతి, నిర్మల్ :** కశ్మీర్ లోని పహల్గావ్ లో మంగళవారం జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక శివాజీచౌక్, గాంధీచౌక్ లో నిర్వహించిన ఈ ప్రదర్శనల్లో వక్తలు మాట్లాడుతూ.. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు తమ ఉగ్రవాద చర్యలతో భారతదేశాన్ని అస్థిరతలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. గతంలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన ప్రతిసారి మన దేశం గట్టి సమాధానం ఇచ్చినా పాకిస్తానుకు బుద్ధి రాలేదన్నారు. ఈ సారి పర్యాటకులు, ప్రత్యేకించి హిందువులే లక్ష్యంగా చేసిన ఈ కాల్పులు మానవత్వానికి మాయని మచ్చగా మిగిలాయని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు చరమ గీతం పడేందుకు పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాకిస్తాన్ వ్యతిరేక నినాదాలు చేశారు.



# అవమానించిన వారే వేడుకలు నిర్వహించడమా?

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్



**కలంజ్యోతి, నిర్మల్ :** అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆయన జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలంటూ ఆదేశించడం హాస్యాస్పదంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ విమర్శించారు. నిర్మల్ పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు చరిత్రలో సముచిత స్థానం కల్పించడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పంచతీర్థాలను ఏర్పాటు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మహిళా రిజర్వేషన్లు, ఆర్టికల్ 370 రద్దు, దళిత, గిరిజన బిడ్డలకు రాష్ట్రపతి పదవులు దక్కేలా చేసిందని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, మహిళలకు కేబినెట్ లో ఎక్కువ స్థానాలు కల్పించి అంబేద్కర్ ఆశయ సాధనకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాగా.. అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలంటూ ఆదేశించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంబేద్కర్ విషయంలో కాంగ్రెస్ తీరు చంపినోడే సంతాప సభ పెట్టినట్లుందని ఎద్దేవా చేశారు. భారతరత్న ఇవ్వకుండా, ఎన్నికల్లో ఓడించి,అడుగడుగునా అవమానించి, చివరకు పార్థివ దేహాన్ని ఢిల్లీలో ఖననం చెయ్యని చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానిస్తే, బీజేపీ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసిమ్మ రాజు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాచకొండ సాగర్, జిల్లా నాయకురాలు అలివేలు మంగ, జిల్లా కన్వీనర్ రమేష్, అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

---

# కొండగట్టులో పెద్ద జయంతికి ముందస్తు పార్కింగ్ ఆంక్షలు

**కలంజ్యోతి, మల్యాల :** జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలలు వచ్చే నెల 20 నుంచి 23వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. పాఠశాలకు వేసవి సెలవులు, భక్తులు, మాల విరమణ చేసే దీక్ష స్వాములు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో తరలిరానున్నారు. ఈ క్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గానూ వాహనాలను ఆలయం వద్దకు రాకుండా చెక్ పోస్ట్, వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో బుధవారం నుంచి వాహనాలను నిలిపేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.



---

# ఈత నేర్చుకునేవారు జాగ్రత్తలు పాటించాలి

## నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** ఈతకోసం సరదాగా వెళ్లి విషాదంగా మారకూడదనీ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హెచ్చరించారు. వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు, యువకులు సరదా కోసం ఈత నేర్చుకోవడానికి బావులు, కాల్వలు, చెరువులకు వెళుతుంటారు. ఈత నేర్చుకునే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందన్నారు. ఈత నేర్చుకునేవారు ఒంటరిగా వెళ్లకూడదని, తల్లిదండ్రుల సమక్షంలో లేదా ట్రైనర్ సమక్షంలో ఈత నేర్చుకోవాలని ఎస్పీ సూచించారు.



# నాగర్ కర్నూల్‌లో నివాళి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** పహల్గవ్ లో హిందూ యాత్రికలపై దాడి చేసి చంపిన ఉగ్రవాదులను ఉరి తీయాలని నాగర్ కర్నూల్ గణేష్ మండపాల యువకులు మరియు హిందూ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి పోస్ట్ ఆఫీస్ మీదుగా అంబేద్కర్ కూడలి వరకు హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించి అనంతరం 28 మందికి పైగా మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ ఉగ్ర దాడి చేసిన వారిని వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా హిందువులు కులాల వారీగా కాకుండా హిందూమతంగా కలిసికట్టుగా జీవించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ గణేష్ మండపాల యువకులు, హిందూ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# 27న రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## హత్నూర బీఆర్ఎస్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



**కలంజ్యోతి, నర్సాపూర్ :** వరంగల్ లో ఈ నెల 27న నిర్వహించనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని హత్నూర మండల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఈ నెల 27వ తారీకు వరంగల్ లో జరిగే భారీ బహిరంగసభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కర్రెగుట్టలో హైటెన్షన్!




**కలంజ్యోతి, హైదరాబాద్ :** మావోయిస్టుల ఆచూకీ కోసం కర్రెగుట్ట ఆపరేషన్ కొనసాగుతున్నది. ఇది దేశంలోనే అతిపెద్ద సైనికచర్యగా భావిస్తుండగా 72 గంటలుగా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అయితే కర్రెగుట్టలను సేఫ్ జోన్ గా మలుచుకున్న మావోల కోసం కేంద్ర పారా మిలిటరీ బలగాలు ప్రణాళికలో భాగంగా మొదట కర్రె గుట్టలపైకి డ్రోన్లు ఎగరేవేశాయి. మరో వైపు హెలికాప్టర్ తో సునిశితంగా కూంబింగ్ చేస్తున్నారు. శాటిలైట్ డ్రోన్ కెమెరా విజువల్స్ చూసిన భధ్రతాబలగాలు షాక్ అయినట్లు తెలుస్తోంది. కర్రె గుట్టలపై దాదాపు 3వేల మంది మావోయిస్టులు మకాం వేసినట్లు భద్రతా బలగాల అంచనా వేస్తున్నాయి. కర్రెగుట్టల చుట్టూ బూబీ ట్రాప్స్, ప్రెషర్ కుక్కర్ బాంబులు, ఐఈడీలు అమర్చినట్లు గుర్తించి కొన్నింటిని ధ్వం సం చేస్తున్నట్లు తెలిపారు. మరి కొద్ది గంటల్లో భీకర ఎన్ కౌంటర్, మారణ హోమం జరగను న్నట్టు తెలుస్తున్నది.

**బంకర్ లో తలదాచుకున్న హిడ్మా..**

ఈ మేరకు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా కర్రెగుట్టల్లోని ఓ బంకర్ తలో తలదాచుకున్నట్లు సమాచారం అందినట్లు పోలీసులు చెబుతున్నారు. హిడ్మా టార్గెట్ గా రంగంలోకి దిగిన కేంద్ర పారామిలిటరీ, ఛత్తీస్ ఘఢ్, తెలంగాణ భద్రతాబలగాలు కర్రెగుట్టలను చేధించేందుకు యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా ముందుకు వెళ్తున్నది. ఈ ఆపరేషన్ కోసం దాదాపు 8 వేల బలగాలతో ఇంచ్ బై ఇంచ్ ముందుకు వెళుతున్నామని, అధునాతన ఆయుధ సంపత్తిని కర్రె గుట్టలకు చేర్చుకుంటున్నాయని అధికారులు తెలిపారు. వారం రోజల పాటు ఆపరేషన్ కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. మరో వైపు భద్రత బలగాలను ధీటుగా ఎదుర్కొనేందుకు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

**నిత్యావసర సరుకులు నిలిపివేత..**

ఇక కర్రెగుట్టల చుట్టూ బూబీ ట్రాప్స్ అమర్చి రోప్ మార్గాన్ని ఏర్పాటు చేసుకున్నామని, సాధ్యమైనంత వరకు భద్రతా బలగాలు ముందుకు కదులుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిత్యావసర సరుకులు వెంకటాపురం నుంచి తీసుకెళ్లినట్లు సమాచారం అందడంతో కర్రెగుట్టలపైకి ఆహారం, మందులు, నిత్యావసర సరుకులను నిలిపివేశారు. ఆహారం లేక మావోయిస్టు యాక్షన్ టీంలు నీరసించి బయటకు వచ్చిన సమయంలో ప్రతి దాడి చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఛత్తీస్ ఘఢ్, మహారాష్ట్ర సరిహద్దుల పరిధిలో సుమారు 280 చదరపు కి.మీ మేర కర్రెగుట్టలు విస్తరించి ఉన్నాయి. ఈ కర్రె గుట్టల చుట్టూ మహారాష్ట్రకు చెందిన సీ60 కమండోస్, తెలంగాణ గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ యూనిట్స్, ఛత్తీస ఘఢ్ కు చెందిన బస్తర్ ఫైటర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఆపరేషన్ లీడ్ చేస్తున్న సెంట్రల్ మిలిటరీ ఫోర్స్ పహారా కాస్తున్నాయి.







# పాక్‌పై యుద్ధం ప్రకటించాలి



**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని రామన్నపేట గ్రామంలో కశ్మీర్ లో ఉగ్రదాడిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని హిందూ-ముస్లింలు కోవొత్తుల ర్యాలీ నిర్వహించి వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మండల మాజీ కో అప్షన్ సభ్యులు అజారుద్దీన్ మాట్లాడుతూ పాకిస్థాన్ మీద యుద్ధం ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అసలు ప్రపంచ పటంలో పాకిస్థాన్ అనే దేశమే లేకుండా చేయాలన్నారు. వారు పదేపదే మతం ఆధారంగా ఉగ్రదాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, బొడిగా సురేష్, వకులాభారణం మౌర్య, నేరాళ్ల సతీష్ రెడ్డి, కోరుట్ల రవీందర్, యల్లా స్వామిరెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి
గురువారం 24.04.2025 General News





# ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**కలంజ్యోతి, పెద్దపల్లి :** తెలంగాణ ఉద్యమంలో పెద్దపల్లి జిల్లా కీలకంగా పని చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లాలో బుధవారం పర్యటించిన ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 160 నుంచి 170 పార్టీ వచ్చిపోయాయని.. కానీ 25 ఏండ్లుగా నిలబడ్డ ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడైందని తెలిపారు. ప్రతి ఒక్కరితోనూ బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకుందని.. తెలంగాణ ప్రజలతో పార్టీది పేగుబంధమని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అవహేళన చేసిన వారికి కూడా గులాబీ జెండా రక్షణగా ఉందని అన్నారు. పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే నంబర్‌వన్‌గా నిలిపామని గుర్తుచేశారు. ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ వేడుకలు చేస్తామని తెలిపారు. రజతోత్సవ సభ పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. గ్రూప్ 1లో అవకతవకలు జరిగాయని.. ఆ పరీక్షను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ జీవో 55 తెస్తే.. కాంగ్రెస్ జీవో 29 తీసుకొచ్చి యువకుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. స్థానికత కోసమే తెలంగాణ పోరాటం జరిగితే.. కాంగ్రెస్ మళ్లీ నాన్ లోకల్ తీసుకొస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ల నుంచి 50 వేల ఉద్యోగాలిచ్చి తామేదో కొత్తగా చేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థులను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. గ్రూప్ 1లో అవకతవకలు జరిగాయని.. ఆ పరీక్షను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ జీవో 55 తెస్తే.. కాంగ్రెస్ జీవో 29 తీసుకొచ్చి యువకుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. స్థానికత కోసమే తెలంగాణ పోరాటం జరిగితే.. కాంగ్రెస్ మళ్లీ నాన్ లోకల్ తీసుకొస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ల నుంచి 50 వేల ఉద్యోగాలిచ్చి తామేదో కొత్తగా చేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థులను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. జిల్లాకో పెట్రోల్ బంక్‌తో వచ్చే లాభమేమీ లేదని వ్యాఖ్యానించారు.

# భూ భారతి చట్టం.. రైతుల చుట్టం..



## కలెక్టర్ క్రాంతి వల్లూరు

**కలంజ్యోతి, ఆందోల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. బుధవారం సంగారెడ్డి జిల్లా అందులో నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్ మండల కేంద్రంలో ఉన్న జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన భూ భారతి చట్టం2025 అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. పారదర్శకత జవాబుదారితనం ఈ చట్టం లక్ష్యమన్నారు. భూ సమస్యలను శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఈ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. సాదా బైనామాలు పరిష్కరించబడతాయన్నారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని, గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తు చేశారు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతితో పరిష్కారం లభించనున్నదని వెల్లడించారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు,ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదన్నారు. భూభారతిలో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే



అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తులపై తహసీల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో పాండు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.